ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి దేవసేన

సుల్తానాబాద్ రూరల్: బీఎల్‌వోలతో మాట్లాడుతున్న నోడల్ అధికారి దేవసేన

సుల్తానాబాద్ రూరల్/ అంతర్గాం/జూలపల్లి/మంథని, జనవరి 21: అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి దేవసేన సూచించారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలన్నారు. ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా చూడాలన్నారు. మరణించిన, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలిగించే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, బీఎల్‌వోలు ఉన్నారు. కాగా అంతర్గాం మండలంలోని మూర్మూర్, పెద్దంపేటలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను అదనపు కలెక్టర్ అరుణశ్రీ పరిశీలించారు. కాగా జూలపల్లి మండలంలోని 24 పోలింగ్‌స్టేషన్‌లో ఆదివారం కొత్త ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆర్ఐలు సదయ్య, స్వర్ణలత కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించారు. మంథని నియోజకవర్గంలో ఆర్డీవో హనుమాన్‌నాయక్ ఆధ్వర్యంలో 288 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా 6036 దరఖాస్తులు

పెద్దపల్లి, జనవరి 21: జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో శని, ఆదివారం రెండు రోజులు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కింద 6036 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఇందులో రామగుండం నియోజకవర్గం - 2684, మంథని నియోజకవర్గం - 1580, పెద్దపల్లి నియోజకవర్గం -1776 దరఖాస్తులు అందాయని వివరించారు. మూడు నియోజక వర్గాల్లో ఫామ్ -6 కింద 2741, ఫామ్ -7 కింద 1987, ఫామ్ కింద 1308 దరఖాస్తులు అందాయన్నారు.

రామగుండం లయన్స్ క్లబ్‌కు అవార్డులు

ఉత్తమ సేవా అవార్డులను అందుకుంటున్న రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, సభ్యులు

కోల్‌సిటీ/రామగిరి, జనవరి 21: రామగుండం లయన్స్ క్లబ్ సేవలకు పలు అవార్డులు దక్కాయి. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్‌లో ఆదివారం రామగుండం క్లబ్ ప్రతినిధులు పాల్గొని తమ బ్యానర్ ప్రజెంటేషన్ చేయగా మొదటి బహుమతి లభించింది. అలాగే క్లబ్ సేవలకు గానూ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును క్లబ్ అధ్యక్షురాలు విజయలక్ష్మికి ఇంటర్నేషనల్ ప్రతినిధులు అందజేసి అభినందించారు. అలాగే బెస్ట్ క్లబ్ ఇన్ పర్మినెంట్ ప్రాజెక్టు అవార్డును కూడా అందజేశారు. కాగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్-2023-24లో సెంటినరీకాలనీ క్లబ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లు షురూ

పెద్దపల్లి రూరల్, జనవరి 21: రాంపల్లి, హన్మంతునిపేట, తుర్కల మద్దికుంట, పెద్దకల్వల శివారులో నిర్వహించనున్న సమ్మక్క-సారలమ్మ జాతరకు ఆయా గ్రామాల్లో నిర్వహణ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కమిటీలను నియమించారు. ఇందులో భాగంగా మా జీ సర్పంచ్, ఎంపీటీసీ మల్లేశం, సర్పంచ్ సదయ్య, కొమురయ్య యాదవ్, మల్యాలరావు, ధర్మపురి, చంద్ర య్య, లక్ష్మీరాజం పాల్గొని హన్మంతునిపేట(రాంపల్లి) జాతర నిర్వహణ విషయమై చర్చించారు.

అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మిస్తాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు
- ముగ్గురు ఎమ్మెల్యేలకు ఘనంగా ఆత్మీయ సన్మానం

పెద్దపల్లిలో ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

పెద్దపల్లి టౌన్, జనవరి 21: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్మించనున్న అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం పనులను త్వరలోనే చేపడుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కొంకటి లక్ష్మీనారాయణను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే అంబేద్కర్ విజ్ఞాన భవనానికి 30 గుంటల స్థలాన్ని కేటాయించారని, నిర్మాణం కోసం రూ.5 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణం చేపడుతామని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దళితులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటుందన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు ఎంతో ప్రేమతో ముగ్గురు ఎమ్మెల్యేలను ఒకే వేదిక మీద ఆత్మీయ సన్మానం చేయడం గొప్ప విషయమన్నారు. ఇక్కడ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు బాపయ్య, సారయ్య, రాజేశ్, మధు, సదయ్య, సతీశ్, శ్యాం, సదానందం, సురేందర్, రామలక్ష్మి, కమల, సునీత పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో దీపాల వేడుకలో కూచిపూడి కళాకారిణులు

'ఖని'లో దీపాల వేడుక

కోల్‌సిటీ, జనవరి 21: అయోధ్యలో శ్రీ రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయ ఆవరణలో దీపాల వేడుక నిర్వహించారు. ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి గుమ్మడి ఉజ్వల ఆధ్వర్యంలో కూచిపూడి చిన్నారులు, వారి పోషకులు అయోధ్య రాముడికి హారతిగా దీపాలు వెలిగించారు.

డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం

మంథని/ధర్మారం, జనవరి 21: మంథని లోని లక్ష్మీనారాయణస్వామి ఆలయం, ధర్మారంలోని శ్రీరామాలయంలో డిజిటల్ స్క్రీన్ ద్వారా అయోధ్యలోని బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తుల సౌకర్యార్థం ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు, నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఆలయాల్లో ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

నేడు మాంసం దుకాణాలు బంద్

గోదావరిఖని, జనవరి 21: అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని సోమవారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మాంసం దుకాణాల బంద్ నిర్వహిస్తున్నట్లు ఆరె కటిక సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గౌళికార్ రాము, గజభీంకార్ నర్సోజి తెలిపారు. దేశ ప్రజల కోసం కనుల పండువగా శ్రీరాముడి గుడిని ప్రారంభిస్తున్న సందర్భంగా జీవహింస చేయరాదని, మటన్, చికెన్ షాపులను బంద్ చేస్తున్నామని, వినియోగదారులు గమనించాలన్నారు.

వార్షిక లక్ష్య సాధనపై దృష్టి సారించాలి

- సంస్థ డైరెక్టర్ (పీఅండ్‌పీ) వెంకటేశ్వర్‌రెడ్డి

వ్యూపాయింట్ ద్వారా ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న డైరెక్టర్

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 21: సింగరేణి సంస్థ నిర్దేశిత లక్ష్య సాధనపై అధికారులు దృష్టి సారించాలని సంస్థ డైరెక్టర్ (పీఅండ్‌పీ) జీ వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టులో పర్యటించి వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. ప్రాజెక్టుకు నిర్దేశించిన వార్షిక లక్ష్య సాధనకు అనుగుణంగా పని స్థలాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తిలో కీలకమైన ఓబీ ఉత్పత్తి వేగవంతం చేసేలా గుత్తేదారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. వార్షిక లక్ష్య సాధన గడువు సమీపిస్తున్న తరుణంలో భారీ యంత్రాల పని తీరు మెరుగుపరుచడంతో పాటు మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉత్పత్తి క్రమంలో రక్షణ సూత్రాల అమలు, కార్మికుల భద్రతపై మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏరియా జీఎం సూర్యనారాయణ, ప్రాజెక్టు అధికారి మధుసూదన్, సర్వే అధికారి నర్సింగరావు, ఇన్‌చార్జి సెక్యూరిటీ అధికారి వెంకటమోహన్ ఉన్నారు.

హర్ష క్రికెట్ టోర్నీ ప్రారంభం

జ్యోతినగర్(రామగుండం), జనవరి 21: రామగుండం జెన్‌కో గ్రౌండ్‌లో ఆదివారం హర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం జరిగింది. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఇక్కడ హర్ష ఫౌండేషన్ నిర్వాహకుడు హర్ష, నాయకులు ఉన్నారు.

నేడు సదరం శిబిరం

ఎలిగేడు/సుల్తానాబాద్/ముత్తారం, జనవరి 21: అంగవైకల్యం ఉన్న వారి కోసం ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సుల్తానాబాద్‌లోని ఎంపీడీవో కార్యాలయం, ముత్తారంలోని ఆరోగ్య కేంద్రంలో సోమవారం సదరం శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవోలు బద్రి శ్రీనివాసమూర్తి, శశికళ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఏర్పాటయ్యే ఈ శిబిరానికి హాజరయ్యేవారు తమ వెంట ఆధార్ జిరాక్స్ ప్రతిని తీసుకొని రావాలని సూచించారు. ఇంతకు ముందే పరీక్షలు చేయించుకుంటే రిపోర్టులు వెంట తెచ్చుకోవాలన్నారు. శిబిరానికి వచ్చే వారి పేర్లను జీపీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా పేర్లను నమోదు చేయించుకోవాలని, ఆ జాబితాను ముందుగా సదరు కార్యదర్శులు, సర్పంచులు ఎంపీటీసీలు, ఆశాలు శిబిరానికి పంపించాలని పేర్కొన్నారు.

మైనార్టీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి కమాన్/పెద్దపల్లి రూరల్, జనవరి 21: పెద్దపల్లిలోని రంగంపల్లి మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సీఈసీ, ఎంఈసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఫిబ్రవరి 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ వై. సుజాత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి గానూ దరఖాస్తు చేసుకునే వానే పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికెట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, సెల్ నెంబర్, నివాస ధ్రువీకరణ సర్టిఫికేట్ జత చేయాలన్నారు. వివరాలకు 9603313883, 8328676648 నంబర్లలో సంప్రదించాలన్నారు.

గుండు రమణయ్యకు పురస్కారం

జూలపల్లి, జనవరి 21: పెద్దాపూర్‌కు చెందిన ప్రముఖ కవి, రచయిత, చిత్రకారుడు గుండు రమణయ్యగౌడ్‌కు 'బాపు చిత్ర కళా పురస్కార్' దక్కింది. సినీ దర్శకుడు, గాయకుడు, నటుడు తనికెళ్ల భరణి శనివారం రాత్రి హైదరాబాద్‌లోని త్యాగరాయగాన ప్రధాన వేదికపై రమణయ్యకు అవార్డు అందించి అభినందనలు తెలిపారు. బాపు 90వ జన్మదినం సందర్భంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కళాకారులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో రమణయ్య చిత్ర లేఖనం పలువురిని ఆకట్టుకున్నది.

ఆర్థిక సాయం అందజేత

రామగిరి, జనవరి 21: సింగరేణి ఆర్జీ-3 డివిజన్ శ్రీజ ఇంఫ్రా సెక్యూరిటీ సర్వీసెస్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న గోదావరిఖనికి చెందిన బూడిద రవీందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి సింగరేణి ఎస్అండ్‌పీసీ, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు మేమున్నామంటూ అండగా నిలిచారు. ఈమేరకు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు రూ1,18,300 అందజేశారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దపల్లి రూరల్, జనవరి 21: రాష్ట్ర వ్యాప్తంగా పండిత ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రూప్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అబ్దుల్లా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఆదివారం జిల్లా అధ్యక్షుడు సట్టు కనకయ్య ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు భిక్షపతి, భరత్‌కుమార్, వెంకటేశ్వర్లు, రాజేశం, మనోహర్, శ్రీనివాస్, శంకర్, కరుణాకర్, భాషా పండితులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు క్రికెట్ పోటీలు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 21: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయవాదులకు ఆదివారం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొదటి అదనపు జడ్జి దుర్గం గణేశ్ టాస్‌వేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏ జట్టుకు కెప్టెన్‌గా రంగు శ్రీనివాస్, బీ జట్టుకు ప్రదీప్ కుమార్ కెప్టెన్‌గా వ్యవహరించగా రంగు శ్రీనివాస్ జట్టు విజేతగా నిలిచింది.

రమాబాయి అంబేద్కర్ సేవలు మరువలేనివి

మంథని, జనవరి 21: రమాబాయి అంబేద్కర్ సేవలు మరువలేనివని ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, రాష్ట్ర కార్యదర్శి పోచయ్య పేర్కొన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేసి రమాబాయి అంబేద్కర్ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని చలో కొయ్యూరు కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఇక్కడ కృష్ణ, చంద్రశేఖర్, కుమార్‌యాదవ్, సుధాకర్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ముగిసిన వర్క్‌షాపు

విభిన్న వేషధారణలో బాలికలు

జ్యోతినగర్, జనవరి 21: బాలికల సాధికారత కోసం రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం ఎన్టీపీసీ ఈడీసీ హాల్‌లో గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ పేరిట ఐదు రోజుల పాటు స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్ట్, క్రాఫ్ట్, రిఫ్రెషర్ కోర్సు, నృత్య తరగతులతో నిర్వహించిన వర్క్‌షాపు ఆదివారంతో ముగిసింది. వేడుకలకు ఎన్టీపీసీ దీప్తి మహిళా సమితి ఉపాధ్యక్షురాలు ఉజ్జ్వాలా దేశాయ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. బాలికల ఉపన్యాసం, నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు శిక్షణ పొందిన బాలికలకు సర్టిఫికెట్లు, ట్రాక్‌షూట్లను అందజేసి అభినందించారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎం అనిల్‌కుమార్, దీప్తి మహిళా సమితి సభ్యులు ఉన్నారు.

మల్లన్న ఆలయంలో జోరుగా పట్నాలు

ఓదెల: పట్నం వేస్తున్న భక్తులు

ఓదెల, జనవరి 21: సమ్మక్క, సారమ్మ జాతర మరో నెల రోజుల్లో ప్రారంభం కానుండడంతో ఓదెల మల్లన్న ఆలయంలో మొక్కులు చెల్లించుకోవడానికి ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో తెల్లవారుజాము వరకే ఆలయానికి దూర ప్రాంతాల భక్తులు భారీగా చేరుకున్నారు. స్వామి వారి సన్నిధిలో పట్నాలు వేసి నైవేద్యంతో మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది చర్యలు చేపట్టారు.

లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయాలి

కోల్‌సిటీ/గోదావరిఖని/జ్యోతినగర్, జనవరి 21: ప్రపంచ మానవాళికి కమ్యూనిజం దిక్సూచి లాంటిదని, లెనిన్ చూపిన దారిలో ప్రతి కార్యకర్త నడవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్, జిల్లా మాజీ కార్యదర్శి గోవర్ధన్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు జేవీ చలపతిరావు, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం కోల్‌సిటీలోని భాస్కర్‌రావు భవన్, గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం, ఎన్టీపీసీలోని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు లెనిన్ శత వర్ధంతి సభను నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఫిలిమ్ మేకింగ్ శిక్షణకు ఖని యూట్యూబర్స్

సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న మేజిక్ రాజా

కోల్‌సిటీ, జనవరి 21: గోదావరిఖనికి చెందిన యూట్యూబర్లు మేజిక్ రాజా, దామెర శంకర్, గొట్టె మహేశ్ ఆదివారం మంచిర్యాలలో జరిగిన ఫిలిం మేకింగ్ శిక్షణ శిబిరానికి హాజరయ్యారు. ప్రముఖ సినీ దర్శకుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమాఖ్య సౌజన్యంతో తెలుగు టీవీ రచయితల సంఘం కలెక్టరేట్‌లో నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. మూల కథ, సన్నివేశ ప్రాధాన్యం, పాత్రల రూపకల్పన, ప్రారంభ, ముగింపు సన్నివేశాలు, సంఘటనల సృష్టి, 24 శాఖలపై అవగాహన, స్క్రీన్ ప్లే, నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక తదితర అంశాల్లో శిక్షణ పొందారు. తెలుగు టీవీ ఫెడరేషన్ అధ్యక్షుడు సురేశ్ అధ్యక్షతన జరిగిన శిబిరంలో ప్రముఖ సినీ దర్శకులు వీఎన్ ఆదిత్య, ప్రేమ్ రాజ్, ప్రవీణ్ చందర్, ప్రముఖ రచయిత శ్రీశైలం మూర్తి, మానస్ శిక్షకులుగా వ్యవహరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి, కలెక్టర్ బదావత్ సంతోష్, విజయ్‌కుమార్ హాజరై ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

మాదిగ ఉపకులాలకు పెద్దపల్లి టికెటివ్వాలి

పెద్దపల్లి టౌన్, జనవరి 21: పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మాదిగ ఉపకులాలకు చెందిన వారికే ఎంపీ టికెట్ ఇవ్వాలని మహనీయుల ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం రాజకీయ పార్టీల నాయకులను కోరారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో స్థానికంగా లేని అనేక మంది ఎన్నికలు రాగానే రావడం, గెలిచిన తర్వాత పెద్దపల్లి పరిసర ప్రాంతాల ప్రజలను, నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని వాపోయారు. ఎస్సీలంటే కేవలం మాదిగలే కాదని, 59 ఉపకులాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇక్కడ నాయకులు కరుణాకర్, అశోక్, జనార్దన్, మల్లేశ్ పాల్గొన్నారు.

కమిటీలు కాదు.. పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలి

కోల్‌సిటీ, జనవరి 21: దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణను నాన్చుతూ వస్తున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మళ్లీ కమిటీ పేరుతో మరోసారి మాదిగలను మోసం చేసేందుకు ముందుకు వచ్చిందని, తమకు కావల్సింది కమిటీలు కాదని, పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసంపల్లి ఆనంద్‌బాబు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలోనూ రెండుసార్లు కమిటీలు వేసిందని, వాటి నివేదిక ప్రకారం ఇప్పటికే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాల్సి ఉందన్నారు. కానీ మోదీ సర్కారు ఇన్నేళ్లు కాలయాపన చేసిందని పేర్కొన్నారు. కేంద్రానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా లోక్‌సభ ఎన్నికలకు ముందే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఫిబ్రవరిలో 'చలో ఢిల్లీ' తలపెడుతామని స్పష్టం చేశారు. మాదిగల ఆత్మగౌరవ పోరాటాన్ని గుర్తించిన తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆనాడే తెలంగాణలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు.

కుక్కల దాడిలో జింక మృతి

ముత్తారం, జనవరి 21: మచ్చుపేట పంచాయతీలోని శుక్రవారంపేట శివారులో జింక కళేబరాన్ని గ్రామస్తులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. కునారం సెక్షన్ ఆఫీసర్ వాయుకుమార్ ఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన జింకను పరిశీలించారు. కుక్కలదాడిలో జింక చనిపోయినట్టు నిర్ధారించారు. జింకకు బీట్ ఆఫీసర్ తిరుపతి గ్రామస్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి దహనం చేశారు.

రాజమల్లు మృతి తీరని లోటు

రాజమల్లు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్, జనవరి 21: పెద్దపల్లి బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ తండ్రి ఉప్పు రాజమల్లు అనారోగ్యంతో మృతి చెందడం కుటుంబానికి తీరని లోటని, చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పల్లెమీది వాడలో రాజమల్లు మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఉప్పు రాజ్‌కుమార్‌ను ఓదార్చారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎల్వోసీ అందించిన ఎమ్మెల్యే

ఎల్వోసీ అందిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు, జనవరి 21: సుల్తాన్‌పూర్, నర్సాపూర్‌కు చెందిన ఇద్దరికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదివారం ఎల్వోసీలను అందించారు. సుల్తాన్‌పూర్‌కు చెందిన జస్వితకు రూ.లక్షా25వేలు, నర్సాపూర్‌కు చెందిన కొమురయ్యకు రూ.60వేల విలువైన ఎల్వోసీలను అందజేశారు. ఇక్కడ సర్పంచ్ వెంకటేశ్వరరావు, నాయకులు మోహన్‌గౌడ్, అశోక్‌రెడ్డి ఉన్నారు.

అభివృద్ధి పనులకు నిధులివ్వండి

- రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

కోల్‌సిటీ, జనవరి 21: రామగుండం నగర పాలక సంస్థ అభివృద్ధికి నిధులివ్వాలని ఎమ్మ